



EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
మంగళవారం
16-09-2025
పేజీలు: 02



## అక్రమ వలసదారులపై ట్రంప్ కీలక నిర్ణయాలు

అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రం డల్లాస్‌లో భారత సంతతికి చెందిన చంద్ర నాగమల్లయ్య దారుణ హత్యకు గురైన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ అమానుష ఘటనపై అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. నిందితుడిపై 'ఫస్ట్ డిగ్రీ మర్డర్' నేరం కింద పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తానని హామీ ఇచ్చారు. అలాగే తన పాలనలో అమెరికాను మళ్లీ సురక్షితంగా మారుస్తానని, అక్రమ వలసదారులు, నేరస్థుల పట్ల ఇక ఏ మాత్రం మెతక వైఖరి ఉండబోదని స్పష్టం చేశారు.



## ఇసుక కోసం వెళ్లి వాగులో చిక్కుకున్నారు..

కాపాడేందుకు వెళ్లినవారు కూడా..

కొన్ని రోజులుగా వరుణుడి ప్రతాపానికి ఓ వైపు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదలతో సతమతమవుతున్న విషయం తెలిసిందే. కుండపోత వర్షాల ధాటికి చాలా గ్రామాల్లో కుంటలు, చెరువులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. అయితే వాళ్లకు మాత్రం అవేం పట్టనట్టుంది. వారంతా ఎండాకాలం అనుకున్నారో.. ఏమో వాగులో ఇసుక తీసుకురావాలని ఫిక్సయ్యారు. ఇంకేంటి అందరూ కలిసి వరదలను సైతం లెక్కచేయకుండా వాగులోకి ట్రాక్టర్లలో వెళ్లి అక్కడే చిక్కుకుని పోయారు. పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని గట్టపల్లి మానేరు వాగులో ఈ ఘటన చోటుచేసుకుంది. గట్టపల్లి గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు లేబర్‌తో కలిసి ఇసుక తీసుకువెళ్లేందుకు మానేరు వాగుకు ఐదు ట్రాక్టర్లతో వెళ్లారు. అయితే వరద నీటి ప్రభావం ఎక్కువ కావడంతో ట్రాక్టర్లు, మనుషులు అందులో ఇరుక్కుపోయారు. అయితే ఈ విషయం తెలుసుకున్న స్థానికులు మరో ముగ్గురు ఇరుక్కున్న వారిని రక్షించేందుకు పెద్ద ట్రాక్టర్‌ను తీసుకొని వెళ్లారు.




# వలసదారులకు నో ఎంట్రీ


అభివృద్ధి చెందిన, అతిపెద్ద ప్రజాస్వామిక వ్యవస్థలు నెలకొని ఉన్న కొన్ని దేశాలు ప్రస్తుతం అలజడులకు లోనవుతున్నాయి. అక్రమంగానో, సక్రమంగానో తమ దేశాల్లోకి ప్రవేశించి, తిష్ఠవేసుకుని కూర్చున్న వలసదారులవల్ల తమకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అడుగంటడమే కాకుండా, శాంతిభద్రతల సమస్య తలెత్తుతోందని, తమ జాతీయ, సాంస్కృతిక విలువలు తరిగిపోతున్నాయని ఆయా దేశస్థులు సాగిస్తున్న ఆందోళనలు అర్థం చేసుకోదగినవే. ప్రపంచ దేశాలకు పెద్దన్నగా వ్యవహరించే అమెరికాలో స్వయంగా అధ్యక్షుడే వలసలకు వ్యతిరేకంగా ఉక్కుపాదం మోపుతున్నారు. 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' నినాదంతో ఉద్యోగ, వ్యాపార విషయాల్లో అమెరికన్లకే పెద్దపీట వేస్తూ వలసదారులపై కఠినమైన ఆంక్షలు విధించడం మొదలుపెట్టారు. పదవిలోకి వచ్చీరాగానే అక్రమంగా తమ దేశంలో తిష్ఠవేసుకు కూర్చున్న అక్రమ వలసదారుల్ని సైనిక విమానాల్లో వెనక్కు పంపేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇప్పుడు విదేశీయుల రాకపైనా కఠినమైన ఆంక్షలు మోపుతున్నారు. తద్వారా అన్ని రంగాల్లో అమెరికన్లకే పెద్దపీట వేయాలన్నది ఆయన ఆకాంక్ష. ఇతర దేశాలనుంచి వచ్చి తమ దేశంలో చట్టబద్ధంగా ఉద్యోగ, వ్యాపారాలు చేస్తున్నవారి వల్ల స్వదేశీయులకు ఉపాధి కరవవుతోందన్నది ఆయన ఆక్రోశం. ఇప్పుడు ఆయన ఆలోచనలను అందిపుచ్చుకున్న అమెరికన్లు కూడా వలసలపై నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వైఖరి చట్టబద్ధంగా అగ్రరాజ్యంలో నివసిస్తున్న ఇతర దేశీయులకు ప్రాణసంకటంగా మారింది. అడపాదడపా వారిపై దాడులు జరుపుతున్న కొందరు దుండగులు అమెరికాను వదిలివెళ్లకపోతే ఇలాంటి దాడులు తప్పవని హెచ్చరిస్తున్నారు. ఇదే తరహాలో బ్రిటన్, ఆస్ట్రేలియా, ఐర్లండ్ వంటి దేశాల్లోనూ ప్రజాఉద్యమాలు మొదలయ్యాయి. ఆస్ట్రేలియాలో 'మార్చ్ ఫర్ ఆస్ట్రేలియా' అని నినదిస్తూ అనేక నగరాల్లో వలసలకు వ్యతిరేకంగా ర్యాలీలు జరుగుతున్నాయి. తాజాగా బ్రిటన్ లోనూ ఈ ధోరణి మొదలైంది. రెండు రోజుల క్రితం 'యునైట్ ది కింగ్డమ్' అంటూ బ్రిటన్ వాసులు స్వచ్ఛందంగా వీధుల్లోకి వచ్చి, అక్రమ వలసలను తెగనాడుతూ చేసిన ప్రదర్శన ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. సుమారు లక్షన్నరమంది నిర్వహించిన ఈ ర్యాలీ లండన్ చరిత్రలోనే కనీవినీ ఎరుగనిదిగా చెబుతున్నారు. గడచిన పదేళ్లలో బ్రిటన్‌కు వలసలు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయన్నది వాస్తవం.



## ఏడీఈ అంబేద్కర్ బంధువు ఇంట్లో రూ. 2 కోట్ల నగదు సీజ్


విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ నివాసంతో పాటు ఆయన బంధువుల ఇంట్లో కూడా ఏసీబీ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. అయితే అంబేద్కర్ నివాసంతో పాటు బంధువుల ఇంట్లో లెక్కలేనంతా డబ్బు బయటపడుతుంది. ఆస్తులు కూడా భారీ స్థాయిలో వెలుగు చూస్తున్నాయి. అంబేద్కర్ బంధువు ఇంట్లో రూ. 2 కోట్ల నగదు పట్టుబడినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. భారీగా బంగారం కూడా పట్టుబడింది. ఈ బంగారం విలువను కూడా అధికారులు లెక్కిస్తున్నారు. రూ. 2 కోట్ల నగదును చూసి ఏసీబీ అధికారులు విస్తుపోయారు. అన్ని రూ. 500 నోట్ల కట్టలే ఉన్నాయి. రూ. 200 నోట్ల కట్టలు ఒకట్రెండు ఉన్నాయి. ఈ నగదును లెక్కపెట్టేందుకు నోట్ల లెక్కింపు యంత్రాల సహాయం తీసుకున్నారు అధికారులు. సాయంత్రంలోగా మరిన్ని ఆస్తులు బయటపడే అవకాశం ఉంది. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయనే ఆరోపణ నేపథ్యంలో విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఏడీఈ బంధువులు, కుటుంబ సభ్యుల ఇళ్లలో అధికారులు మొత్తం 15 బృందాలుగా విడిపోయి గచ్చిబౌలి , మాదాపూర్ , హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాల్లో పలుచోట్ల సోదాలు చేపట్టారు.

## ఆ విషయాన్ని పట్టించుకోని ఐసిసి... పాక్‌కి బుద్ధి వచ్చేలా..



ఆసియాకప్‌లో భాగంగా ఆదివారం భారత్, పాకిస్థాన్‌ల మధ్య మ్యాచ్ జరిగిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో భారత్, పాకిస్థాన్‌పై 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో జరిగిన ఓ సంఘటన తీవ్ర వివాదానికి తెర తీసింది. ఈ మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు పాకిస్థాన్ ఆటగాళ్లకు షేక్ హ్యాండ్ ఇవ్వలేదు. దీనిపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆగ్రహం వ్యక్తం చేసింది. మ్యాచ్ రెఫరీని ఆండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలంటూ, అంతర్జాతీయ క్రికెట్ సంఘం, ఆసియా క్రికెట్ సంఘానికి ఫిర్యాదు చేసింది. అయితే పాకిస్థాన్‌కు ఐసిసి, ఎసిసి బద్ధి వచ్చేలా సమాధానం ఇచ్చింది. పాకిస్థాన్ ఫిర్యాదును ఐసిసి పెద్దగా పట్టించుకోలేదు. మ్యాచ్ రిఫరీపై చర్యలకు అంగీకరించలేదు. పిసిబి డిమాండ్‌ను తిరస్కరించింది. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధికారికంగా మాత్రం ఆసియాకప్ నుంచి వైదొలుగుతామని ఇంతవరకూ అధికారికంగా ప్రకటించలేదు. ఈ నేపథ్యంలో ముందుకుగా నిర్ణయించిన విధంగానే బుధవారం పాకిస్థాన్, యుఎఇతో మ్యాచ్‌లో తలపడనున్నట్లు తెలుస్తోంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధిస్తే పాకిస్థాన్ సూపర్ 4కు చేరుకుంటుంది. ఇది జరిగితే సెప్టెంబర్ 21వ తేదీన ఆ జట్టు టీం ఇండియాతో తలపడనుంది.

## 'జటాధర' వచ్చేది అప్పుడే..




నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని అందించే ఈ పాన్ ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. అద్భుతమైన విజువల్స్, పౌరాణిక ఇతివృత్తాలతో తెరకెక్కుతున్న ఈ చిత్రం టీజర్ ఇటీవల విడుదలై నేషనల్ వైడ్‌గా వైరల్ అయ్యింది. మూవీ మేకర్స్ తాజాగా రిలీజ్ డేట్‌ని ప్రకటించారు. జటాధర సినిమా నవంబర్ 7న గ్రాండ్‌గా రిలీజ్ అవుతోంది. రిలీజ్ డేట్ పోస్టర్ అదిరిపోయింది. సుధీర్ బాబు, సోనాక్షి సిన్హా తో పాటు దివ్యా ఖోస్లా, శిల్పా శిరోద్కర్, ఇంద్రకృష్ణ, రవి ప్రకాష్, నవీన్ నేని, రోహిత్ పాఠక్, ఝాన్సీ, రాజీవ్ కనకాల, శుభలేఖ సుధాకర్ లాంటి అద్భుత తారాగణం స్క్రీన్‌పై కనువిందు చేయనున్నారు. జీ స్టూడియోస్ సమర్పిస్తున్న జటాధరను ఉమేష్ కుమార్ బన్సాల్, శివిన్ నారంగ్, అరుణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింఘాల్, నిఖిల్ నందా నిర్మిస్తున్నారు.



## 140 కోట్ల మంది ఉన్నారు, గంపెడు మొక్కజొన్న పొత్తులైనా కొనరు భారత్‌పై లుట్నిక్ ఫైర్

అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ మరోసారి భారత్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అమెరికా నుంచి మొక్కజొన్నను దిగుమతి చేసుకోవడానికి భారత్ చూపిన విముఖత అలాగే విధించిన అధిక సుంకాలపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. భారత్ తన సుంకాలను తగ్గించుకోకపోతే.. అమెరికాతో ఆరోగ్యకరమైన వాణిజ్య సంబంధాలను కొనసాగించడం కష్టం అవుతుందని లుట్నిక్ హెచ్చరించారు. భారత దేశంలో 140 కోట్ల మంది ప్రజలు ఉన్నారని లుట్నిక్ తెలిపారు. మరి వారు అమెరికా నుంచి కనీసం ఒక్క గంపెడు మొక్కజొన్ననైనా ఎందుకు కొనడం లేదని ప్రశ్నించారు. భారత్ మనకు ప్రతిదీ అమ్ముతోందని.. కానీ మన మొక్కజొన్నను కొనడానికి మాత్రం వారు నిరాకరిస్తారని తెలిపారు. అంతేకాకుండా భారత్ ప్రతి దానిపై సుంకాలు విధిస్తోందని లుట్నిక్ పేర్కొన్నారు. ఇది కేవలం వారు మాత్రమే లాభం పొందే వాణిజ్య సంబంధం అని ఆయన అభివర్ణించారు. అమెరికా మార్కెట్‌కు భారత్ సులభంగా ప్రవేశాన్ని పొందుతున్నప్పటికీ.. అమెరికన్ వస్తువులపై మాత్రం ఆంక్షలు విధిస్తోందని ఆయన ఆరోపించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలను పునరుద్ఘాటిస్తూ.. 'న్యాయమైన, పరస్పర వాణిజ్యం' ఉండాలని లుట్నిక్ అన్నారు. "మీ సుంకాలను తగ్గించుకోండి, మీరు మాతో ఎలా ప్రవర్తిస్తున్నారో అలాగే మేము కూడా మీతో ప్రవర్తిస్తాం" అని ఆయన భారత్‌కు పరోక్షంగా సూచించారు. లుట్నిక్ ప్రకారం.. భారత్ వస్తువులపై సుంకాలు విధించడం ద్వారా గతంలో జరిగిన అన్యాయాలను సరిచేయాలని అమెరికా కోరుకుంటోంది. ట్రంప్ ప్రభుత్వం భారతీయ వస్తువులపై 50 శాతం వరకు సుంకాలు విధించింది.



## మాళవిక హాట్ లుక్స్

హీరోయిన్ మాళవిక మోహనన్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇన్నాళ్లు తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటించి తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. ఇక ఇప్పుడు రాజా సాబ్ సినిమాతో తెలుగు తెరకు పరిచయం కాబోతుంది. ప్రభాస్, డైరెక్టర్ మారుతి కాంబోలో రాబోతున్న ఈ సినిమా పై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. అయితే ఓ సినిమా కోసం మాళవిక కేవలం రెండు వారాల్లోనే 8 కిలోల బరువు పెరిగిందట. అంతకు ముందు 14 రోజుల్లోనే బరువు తగ్గింది. గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మాళవిక.. తన ఫిట్నెస్ సిక్రెట్ రివీల్ చేసింది. ఒక సినిమాలో తన పాత్ర కోసం కేవలం 14 రోజుల్లోనే 8 కిలోల బరువు తగ్గిందట. అది తనకు చాలా కష్టమైన దశ అని చెప్పుకొచ్చింది.తక్కువ కేలరీలు ఉన్న ఆహారం తీసుకున్నానని.. అదే సమయంలో శారీరకంగా చాలా కష్టపడి స్టంట్స్,

02 EVENING EDITION
మంగళవారం | 16 సెప్టెంబర్ 2025 4PM
www.suryaa.com
నేటి దినపత్రిక సూర్య www.suryaa.com EVENING EDITION 4PM

# ఇవాళ సాయంత్రం హైదరాబాద్‌లో అతి భారీ వర్షం



రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో మరోసారి వాన దంచికొట్టనుంది. మంగళవారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి వరకు భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలంగాణ వెదర్‌మ్యాన్ టీ బాలాజీ హెచ్చరించారు. బాలాజీ హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం నాటి పరిస్థితులు పునరావృతం అయ్యే అవకాశం ఉంది. మధ్యాహ్నం 3 గంటల వరకు పొడి వాతావరణం ఉండే అవకాశం ఉంది. ఇక సాయంత్రం 4 గంటల నుంచి అర్ధరాత్రి వరకు కుండపోత వర్షం కురిసే అవకాశం ఉంది. కాబట్టి నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బుధవారం తెల్లవారుజామున కూడా వర్షం కురిసే అవకాశం ఉంది. హైదరాబాద్ నగరంతో పాటు మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, సిద్దిపేట, రంగారెడ్డి, వికారాబాద్, యాదాద్రి భువనగిరి, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల్లో కూడా ఇవాళ భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని బాలాజీ హెచ్చరించారు. రాత్రంతా కుండపోత వర్షం కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



## రైతులను పట్టించుకోని కూటమి సర్కార్ పై జగన్ ఆగ్రహం

ఎపి సిఎం చంద్రబాబు హయాంలో పంటల ధరల పతనంలో రికార్డులు ఇంకెవ్వరికీ సాధ్యం కావని మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. కర్నూలులో కిలో ఉల్లి మూడు రూపాయలేనానని రూపాయిన్నరకే కిలో టమోటానా..ఇవేం ధరలు ? అని ప్రశ్నించారు. రైతులను పట్టించుకోని చంద్రబాబు సర్కార్ పై జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు బతకొద్దా? అని కొన్ని వారాలుగా రైతులు లబోదిబోమంటున్నా కనికరం కూడా చూపడం లేదు కదా? అని విమర్శించారు. ఉల్లి, టమోటా రైతుల వీడియోలతో జగన్ ఎక్స్ లో పోస్టు చేశారు. క్వింటాల్ ఉల్లిని రూ. 1200 కు కొనుగోలు చేయమంటూ.. ప్రకటనల మీద ప్రకటనలు చేశారని, కానీ తూతూ మంత్రంగా చేసి, అదే కర్నూలు మార్కెట్ లో వేలం వేయించారని మండిపడ్డారు. ఎవ్వరూ కొనడం లేదు, ఏమీ చేయలేమని అభిప్రాయాన్ని.. కలిగించడానికి చేసిన ప్రయత్నం కాదా ఇది ? అని ఎద్దేవా చేశారు. ఆన్ లైన్, స్టోర్లలో కిలో రూ.29-రూ.32 కు అమ్ముతున్నారు ? అని రైతు బజారులలో కూడా కిలో రూ. 25లకు తక్కువ అమ్మడం లేదు కదా ? అని రైతులకు ఎందుకు ధర రావడం లేదు ? అని జగన్ నిలదీశారు. తమ తప్పు కాదా చంద్రబాబు ? అని ఇంత జరగుతున్నా రైతులను ఆదుకోవడానికి.. కనీసం దృష్టి పెట్టక పోవడం అన్యాయం అని ధ్వజమెత్తారు.

# తమన్నా 'డూ యూ వాన్నా పార్ట్‌నర్' రివ్యూ





మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా, బాలీవుడ్ బ్యూటీ డయానా పెంటీ లీడ్ రోల్స్‌లో నటించిన లేటెస్ట్ వెబ్ సిరీస్ 'డు యూ వాన్నా పార్ట్‌నర్' అమెజాన్ ప్రైమ్ వీడియోలో సెప్టెంబర్ 12న స్ట్రీమింగ్‌కు వచ్చింది. మరి ఈ వెబ్ సిరీస్ ప్రేక్షకులను ఎంతమేర ఆకట్టుకుందో ఈ రివ్యూలో చూద్దాం. సిఖా రాయ్(తమన్నా), అనహిత(డయానా పెంటి) తమ ఉద్యోగాలు మానేసి సొంతంగా ఎదగాలని చూస్తారు. ఈ క్రమంలో సిఖా తన తండ్రికి ఎంతో ఇష్టమైన బీరు తయారి విధానాన్ని బిజినెస్‌గా చేయాలని భావిస్తుంది. ఈ క్రమంలో అనహితతో కలిసి బీర్ తయారు చేసే కంపెనీని స్థాపిస్తుంది. ఈ క్రమంలో వారికి తోడుగా బాబీ(నకుల్ మెహతా), డేవిడ్ జోన్స్(జావేద్ జాఫ్రీ) సహాయపడతారు. అయితే, వారి జీవితంలో విక్రమ్ వాలియా, లైలా సింగ్ వంటి వారు ప్రవేశిస్తారు. ఇంతకీ వీరు సిఖా, అనహిత లతో ఎందుకు తారసపడ్డారు..? వీరితో వారికి ఎలాంటి సంబంధం ఉంటుంది..? సిఖా-అనహిత బిజినెస్‌లో ఎలాంటి అవరోధాలు వస్తాయి..? అవి వారి మధ్య ఎలాంటి విభేదాలు తెస్తాయి..? చివరకు ఏం జరిగింది..? అనేది ఈ వెబ్ సిరీస్ కథ. వుమెన్ ఎంపవర్‌మెంట్ గురించి ప్రసంగాలు చాలానే చూసుంటాం. ఈ వెబ్ సిరీస్ లో అది మనకు కళ్లకు కట్టినట్లు చూపెట్టారు. మహిళలు ఏ రంగంలోనైనా రాణించేందుకు ఆసక్తితో పాటు ఎంత కష్టపడతారు అనేది మనకు ఈ సిరీస్‌లో కనిపిస్తుంది. సిఖా తన తండ్రి చేయలేకపోయిన పనిని తన స్నేహితురాలు అనహిత తో కలిసి ఎలాగైనా చేసేందుకు వేసే ప్రణాళికలు.. చేసే ప్రయత్నాలు బాగున్నాయి. మగవారు మాత్రమే చేయగలిగే బీర్ తయారీ బిజినెస్‌ను ఆడవారు కూడా చేయగలరనే అంశాన్ని మనకు ఇందులో చూపెట్టారు. తమన్నా, డయానా పెంటీలు తమ పర్ఫార్మెన్స్‌లతో ఈ వెబ్ సిరీస్‌ను క్యారీ చేసిన విధానం బాగుంది. ఇక ఈ సిరీస్‌లో మరో ముఖ్యమైన పాత్రగా జావేద్ జాఫ్రీ నిలిచాడు. ఆయన స్క్రీన్‌పై కనిపించినంత సేపు ప్రేక్షకులను ఆకట్టుకుంటాడు. మిగతా క్యాస్టింగ్ కూడా ఫర్వాలేదనిపిస్తుంది. కథలో మంచి పాయింట్ ఉంది. ఇది సరిగ్గా ఎగ్జిక్యూట్ అయి ఉంటే ప్రేక్షకులకు ఓ మంచి వెబ్ సిరీస్ చూసామనే ఫీలింగ్ ఉండేది. ఇక ఈ వెబ్ సిరీస్‌కు బ్యాక్‌గ్రౌండ్ లో వచ్చే మ్యూజిక్ మరో ప్లస్ పాయింట్ అని చెప్పాలి. కథకు అనుగుణంగా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. నేటి జనరేషన్‌కు సరిపోయే కథ ఇందులో ఉన్నప్పటికీ, అది ప్రేక్షకులకు కనెక్ట్ కాదు. ఏదో పాత చింతకాయ పచ్చడి లాంటి సినిమా చూస్తున్న భావన ప్రేక్షకులకు కలుగుతుంది. దానికి కారణం ఈ సిరీస్‌లో కొత్తదనం లేకపోవడం. స్త్రీలు ఏం చేయాలనుకున్నా చేస్తారు.. అనే చిన్న పాయింట్‌ను పట్టుకుని, దర్శకులు ఇంత కథ నడిపించారే.. అని సగటు ఆడియన్స్ ఫీల్ అవుతారు. ఇక ఈ వెబ్ సిరీస్‌కు మరో మేజర్ మైనస్ పాయింట్ దీని నెరేషన్. కథలో చాలా నెమ్మదితనం.. అనవసరమైన ల్యాగ్ సీన్స్.. ఎన్నో మనకు ఇందులో కనిపిస్తాయి. ఇవి ప్రేక్షకులకు విసుగు తెప్పిస్తాయి. నటీనటుల పరంగా లీడ్ రోల్స్ తో పాటు మరికొన్ని పాత్రలు పర్వాలేదనిపించాయి. అయితే కేమియో పాత్రలు, మరికొన్ని పాత్రల నిడివి పెంచి ఉంటే బాగుండేది. చాలా మంది స్టార్స్ ఉన్నా, వారికి పర్ఫెక్ట్ క్యారెక్టర్ పడలేదు అని ఈ వెబ్ సిరీస్ చూస్తే అర్థమవుతుంది. దర్శకులు అర్చిత్ కుమార్ — కాలిన్ ఈ వెబ్ సిరీస్‌ను ఎగ్జిక్యూట్ చేసిన విధానం ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. రొటీన్ కథ అయినా, ఎగ్జిక్యూషన్ బాగుండి ఉంటే, ఈ సిరీస్ రిజల్ట్ వేరేలా ఉండేది. మంచి క్యాస్టింగ్‌ను కూడా వారు వినియోగించుకోలేకపోయారు. సంగీతం పరంగా బాక్‌గ్రౌండ్‌లో వచ్చే సాంగ్స్, ట్యూన్స్ బాగున్నాయి. సినిమాటోగ్రఫీ వర్క్ ప్రేక్షకులను మెప్పిస్తుంది. ఎడిటింగ్ వర్క్ ఇంకా బెటర్‌గా ఉండాల్సింది చాలా సీన్స్ ను ట్రిమ్ చేసి ఉంటే బెటర్‌గా అనిపించేది. నిర్మాణ విలువలు బాగున్నాయి. తెలుగు డబ్బింగ్ పర్వాలేదు.

# హాట్ దిశా

తెలుగులో ఎంతో మంది ముద్దుగుమ్మలు తమ అందచందాలతో, నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కానీ ఆతర్వాత టాలీవుడ్ కు దూరం అయ్యారు. తెలుగులో కొన్ని సినిమాలే చేసి ఆ తర్వాత బాలీవుడ్ కు చెక్కేసినవారు చాలా మంది ఉన్నారు. కొంతమంది ముద్దుగుమ్మలు ఒకటి రెండు సినిమాలతోనే పరిమితం అవుతున్నారు. పెళ్లి చేసుకొనో.. లేక అవకాశాలు లేక సినిమాలకు దూరం అయ్యారు. ఒక ముద్దుగుమ్మ తెలుగులో రెండే సినిమాలు చేసింది. అందులో ఒకటి డిజాస్టర్ కాగా ఓ సినిమా సంచలన విజయం సాధించింది. కానీ ఈ బ్యూటీకి ఆఫర్స్ మాత్రం లేదు. ఇప్పుడు ఒకొక్క సినిమాకు రూ. 3 కోట్లు వసూల్ చేస్తుంది ఈ చిన్నది. అలాగే ఆమె ఆస్తి పాస్తులు కూడా కోట్లల్లో ఉన్నాయి. అంతే కాదు ఇండస్ట్రీలో ఆమెను మించిన హాట్ బ్యూటీ లేదు.




## అల్లరి చేస్తోందని విద్యార్థిని తలపై కొట్టిన టీచర్..

### పుర్రె ఎముక చిట్లిన వైనం

తరగతి గదిలో విద్యార్థిని అల్లరి చేస్తోందని ఉపాధ్యాయుడు కొట్టడంతో బాలికకు తలకు తీవ్ర గాయాలు. చిత్తూరు జిల్లా పుంగనూరులో చోటు చేసుకున్న ఘటన. స్థానికంగా ఓ ప్రైవేట్ పాఠశాలలో ఆరో తరగతి చదువుతోన్న హరి, విజేతల కుమార్తె సాత్విక నాగశ్రీ (11). ఈ నెల 10న తరగతి గదిలో విద్యార్థిని అల్లరి చేస్తోందని తలపై స్కూల్ బ్యాగ్ తో కొట్టిన హిందీ ఉపాధ్యాయుడు. తలనొప్పిగా ఉందని మూడు రోజుల నుంచి పాఠశాలకు వెళ్లకపోవడంతో.. బాలికను పుంగనూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలింపు. బెంగళూరు తీసుకెళ్లాలని తల్లిదండ్రులకు సూచించిన వైద్యులు. బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించగా.. పుర్రె ఎముక చిట్లినట్లు పరీక్షల్లో స్పష్టం. ఈ మేరకు సోమవారం రాత్రి స్కూల్ యాజమాన్యంపై విద్యార్థిని తల్లి, బంధువులు పోలీసులకు ఫిర్యాదు.

## రైల్వే రిజర్వేషన్‌కు ఆధార్ లింక్

రైల్వే టికెట్ బుకింగ్ వ్యవస్థలో పారదర్శకత పెంచేందుకు, మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు రైల్వే బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ 1 నుంచి జనరల్ రిజర్వేషన్ టికెట్‌ల బుకింగ్‌కు కూడా ఆధార్‌ను తప్పనిసరి చేయబోతోంది. ఈ నిబంధన బుకింగ్ ప్రక్రియ మొత్తానికి కాకుండా, టికెట్లు అందుబాటులోకి వచ్చిన మొదటి 15 నిమిషాల వరకు మాత్రమే వర్తిస్తుంది. ప్రస్తుతం తత్కాల్ టికెట్‌లు బుక్ చేసుకోవాలంటే ఐఆర్‌సిటిసి ఖాతాకు ఆధార్ అనుసంధానం తప్పనిసరిగా ఉంది. ఇప్పుడు ఈ విధానాన్ని జనరల్ కోటా టికెట్లకు కూడా వర్తింపచేస్తున్నారు. ఒక ప్రయాణికుడు నవంబర్ 15న ప్రయాణించేందుకు టికెట్ బుక్ చేసుకోవాలనుకుంటే, నిబంధనల ప్రకారం 60 రోజుల ముందుగా, అంటే సెప్టెంబర్ 16న అర్ధరాత్రి 12. 20 గంటలకు బుకింగ్స్ ఓపెన్ అవుతాయి. కొత్త నిబంధన ప్రకారం, 12. 20 నుంచి 12. 35 గంటల మధ్య, అంటే మొదటి 15 నిమిషాల పాటు కేవలం ఆధార్ వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న ఐఆర్‌సిటిసి యూజర్లు మాత్రమే టికెట్లు బుక్ చేసుకోగలరు.

## వీధి కుక్కల సమస్యకు యూపీలో సరికొత్త పరిష్కారం..

# కీలక నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం



ఉత్తరప్రదేశ్‌లో పెరుగుతున్న వీధి కుక్కల బెడదకు అడ్డుకట్ట వేయడానికి ప్రభుత్వం ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. వీధి కుక్కల నియంత్రణకు గాను దేశంలోనే మొట్టమొదటిసారిగా ఒక ప్రత్యేకమైన జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ కేంద్రం ద్వారా కుక్కల సంఖ్యను తగ్గించడమే కాకుండా, వాటి ప్రవర్తనను పర్యవేక్షించి, ప్రజల భద్రతను కూడా మెరుగుపరచాలని యోచిస్తోంది. పెరుగుతున్న కుక్క కాటు సంఘటనలు, వాటి వల్ల ప్రజల్లో నెలకొన్న భయం నేపథ్యంలో ఈ చర్య చాలా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కొత్త విధానం ప్రకారం, మొదటిసారి మనిషిని కరిచిన కుక్కలను పట్టుకుని, వాటికి పది రోజుల పాటు కేంద్రాన్ని ఉంచి, రేబిస్ వంటి వ్యాధులను నివారించడానికి టీకాలు వేస్తారు. అంతేకాకుండా, వాటి ప్రవర్తనను పర్యవేక్షించడానికి వీలుగా శరీరంలో ఒక మైక్రోచిప్‌ను అమరుస్తారు. ఈ చిప్ ద్వారా ఆ కుక్క ఎక్కడుంది, దాని ఆరోగ్యం ఎలా ఉంది అనే వివరాలను తెలుసుకోవచ్చు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఆ కుక్కను మళ్లీ దాని స్థానంలో వదిలిపెడతారు. ఈ చర్య కుక్కల సంఖ్యను నియంత్రించడమే కాకుండా, వాటికి సరిపడా ఆరోగ్య సంరక్షణ అందించడానికి కూడా ఉపయోగపడుతుంది.

## మానవత్వం పరిమళించిన వేళ.. హిందూ మహిళకు అంత్యక్రియలు నిర్వహించిన ముస్లిం యువకుడు

మన దేశంలో భిన్నత్వంలో ఏకత్వం తరచుగా కనిపిస్తూనే ఉంటుంది. అనేక ప్రాంతాల్లో హిందువులు, ముస్లింలు అన్నదమ్ముల వలనే కలిసి మెలసి జీవిస్తారు. అయితే తమ పొరుగున నివసిస్తున్న హిందూ మహిళ మరణిస్తే.. ఆమెకు అన్నీ తానై హిందూ సంప్రదాయంలో అంత్యక్రియలు నిర్వహించిన ముస్లిం కొడుకు గురించి మీకు తెలుసా..! అవును, రాజస్థాన్‌లోని భిల్వారాలో అలాంటి హృదయ విదారక దృశ్యం కనిపించింది. ఇక్కడ 67 ఏళ్ల హిందూ మహిళ మరణించింది. ఇప్పటికే భర్త, కొడుకుని పోగొట్టుకున్న ఆ మహిళకు 42 ఏళ్ల ముస్లిం యువకుడు కొడుకుగా మారాడు. ఆమె చితిని వెలిగించాడు. హిందూ సంప్రదాయం ప్రకారం.. ఆమె చితా భస్మాన్ని త్రివేణీ సంగమం క్షేత్రంలో నిమజ్జనం చేస్తానని చెప్పాడు. ఈ విషయం తెలిసిన తర్వాత తల్లీ కొడుకుల మధ్య ఉన్న ఈ ప్రత్యేకమైన సంబంధాన్ని ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఇలాంటి సంఘటన చాలా అరుదుగా కనిపిస్తుందని వారు చెబుతున్నారు. 42 ఏళ్ల అస్గర్ అలీ మనియారిలోని జంగి మొహల్లాలో నివసిస్తున్నాడు. అతనికి ఒక చిన్న దుకాణం ఉంది. అలీ .. 67 ఏళ్ల శాంతి దేవి పక్కపక్కనే నివసిస్తున్నారు.